## అనుమానాస్పద స్థితిలో మేకలు మృతి

హుస్నాబాద్, సెప్టెంబరు8, ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన రైతు మర్రి ఓదయ్యకు సంబంధించిన 15 మేకలు శుక్రవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మర ణించినట్లు ఆ గ్రామ సర్పంచ్ గంగం మదన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మేకల మృతికి కారణాలు తెలియరాలేదు. ఈ మేకల మృతి విషయంపై గ్రామ స్థులు పలు విధాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తు న్నారు. గ్రామంలో ఆరు బయట గడ్డి మందు కానీ లేక విష గుళికలు గాని చల్లి మేకల మృతికి కారకులై ఉంటారని అంటున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు పరిశోధించి కారణాలు వెల్లడిం చి నష్ట పోయిన రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులతో పాటు బాధిత రైతు మర్రి ఓదయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.



మృతి చెందిన మేకలు

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఆర్థిక ఇబ్బందులతో యువ రైతు ఆత్మహత్య

పాపన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొంపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బురిగాని సాయిలు (30) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రెండు నెలల క్రితం వ్యవసాయ భూమిలో బోరు వేసిన అనుకున్నంత నీరు పడకపోవడంతో బోరుకై చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనోవేదన పడుతూ వస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సాయిలు ఆగస్టు 22న వ్యవసాయ భూమిలో పురుగుల మందుతాగి వాంతులు చేసుకుంటూ అవస్థలు పడుతున్న దృ శ్యాన్ని అటుగా వెళ్లిన వారు చూసి కుటుంబ సభ్యు లకు సమాచారం ఇచ్చారన్నారు. అవస్థలు పడు తున్న సాయిలును చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారన్నారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న సాయిలు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఈ నెల 3వ తారీ ఖున గాంధీ ఆసుపత్రికి తరలించారన్నారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న సాయిలు మృతి చెందారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

### 10న మత్స్యకార సహకార సంఘం సభ్యులకు
## గుర్తింపు కార్డుల పంపిణీ : కలెక్టర్

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : మత్స్యకార సహకార సంఘం సభ్యుల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. ఈనెల 10న మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌యాదవ్ జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో అయన శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని చింతల చెరువులో చేప లు వదిలే కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి మార్కెట్‌లో 8 వేల మందితో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలలోని మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ ఉంటుం దన్నారు. సభకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను అదేశించారు. ఆయన వెంట మత్స్యశాఖ ఎడి మల్లేశం, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, నాయకులు వేలేటీ రాధాకృష్ణశర్మ, రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి తదితరు లు ఉన్నారు.

### అభివృద్ధి పనుల పరిశీలన

అనంతరం కలెక్టర్ సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో 4 కోట్లతో నిర్మిస్తున్న జిల్లా మహిళా సమాఖ్య భవనం, కోటి రూ పాలతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమం, 70 లక్షతో నిర్మిస్తన్న మహిళ ప్రాంగణం పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూ ర్తి చేయాలన్నారు. అయన వెంట అధికారులు రాంగోపాల్‌రెడ్డి, ర వీందర్, మధుసూదన్ తదితరులు ఉన్నారు.


## సిద్దిపేట విలీనం కేసు కొట్టివేత
### తుది తీర్పు వెల్లండించిన హుస్నాబాద్ న్యాయస్థానం



నిర్ధోషులుగా కోర్టునుండి బయటకు వస్తున్న నిందిత యువకులు

హుస్నాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం నూతన జిల్లాల ఏర్పాటు విషయంలో కొన్ని ప్రాంతాలను నూతన జిల్లాలో కలిపేందుకు చేసిన ప్రతిపాదనల్లో కరీంనగర్ జిల్లాలో కొనసగుతున్న హుస్నా బాద్ ప్రాంతాన్ని సిద్దిపేట జిల్లాలో విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హుస్నాబాద్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగడంతో అందునా సెల్‌టవర్‌ను ఎక్కి దూకి చస్తామని బెదిరిం చిన కొంత మంది యువకులు జేరిపోతు జనార్ధన్, రాగి శ్రీనివాస్ యాదవ్, రవిందర్‌నాయక్‌లపై హుస్నాబాద్ పోలీసులు 2016 సంవత్సరంలో కేసు నమోదు చేసి న్యాయస్థానంకు పంపారు. ఈ విషయంలో ఇన్నాళ్ళు వాగూ మ్లలం ఆలకించిన న్యాయస్థానం శుక్రవారం నాడు తుదితీర్పును వెల్లడించింది. ఈ కేసును కొట్టివేస్తూ హుస్నాబాద్ న్యాయమూర్తి శివరంజని ఈ తీర్పును వెల్లడించారు. ఈ కేసుపై ఇన్ని రోజులు న్యాయవాదిగా చిత్తారి రవిందర్ వాం గ్మూలం సేకరించి కేసు కొట్టివేసేలా వాదించారు. దీంతో నిర్ధోషులు గా ఈ ముగ్గురు యువకులు న్యాయస్థానం ఎలాంటి శిక్షకు గురి కాకుండా బయటకు వచ్చి న్యాయవాది చిత్తారి హన్మయ్యను శాలు వాతో సత్కరించారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా నరోత్తం నియామకం



నరోత్తంకు ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ఉత్వర్వులు అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ చైర్మ న్‌గా వై నరోత్తంను నియమి స్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జహీరాబాద్ పట్టణానికి చెందిన వై నరో త్తం ఇటీవలనే కాంగ్రెస్ పార్టీ నుంచి సిఎం కేసిఆర్ సమక్షం లో బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన విషయం పాఠకులకు విధిత మే. జహీరా బాద్ శాసన సభ స్థానం నుంచి బిఆర్‌ఎస్ అభ్య ర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేయా లన్న ఆలోచనతో ఉన్న నరో త్తంకు బిఆర్‌ఎస్ అధినా యకత్వం సిట్టింగ్ ఎమ్మెల్యే మాణిక్‌రా వుకే మరో మారు అవకాశం కల్పించడంతో అసంతృప్తితో ఉన్న నరోత్తంకు కార్పోరేషన్ చైర్మన్ పదవి అందించి తృప్తిపర్చారని చెప్పవచ్చు. ఏదేమైనా షెడ్యూల్ కులా అభివృద్ధి సంస్థ కార్యదర్శి రాహుల్ బొజ్జ నరోత్తంను చైర్మ న్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా నియామక పత్రాలను రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు నరోత్తంకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నరోత్తం చైర్మన్‌గా నియమితులు కావడంతో నియోజకవర్గంలోని బిఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ నరోత్తంకు శుభాకాంక్షలు తెలు పుతున్నారు.

## క్యాన్సర్ చికిత్స కోసం మంత్రి హరీష్‌రావు చొరవ

కొండపాక, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త దుద్దెడ గ్రామానికి చెందిన పల్లె అమూల్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయన్ని మం డల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ద్వారా తెలుపుకున్న ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీస్‌రావు తెలుసుకొని శుక్రవా రం అమూల్య వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామి ఇచ్చినట్లు నూనె కుమార్ తెలిపారు. అమూల్య చికిత్స కోసం అన్ని చర్యలు తీసుకొవాలని ఒఎస్‌డి శ్రీనివాస్‌ను అదేశించినట్లు ఆయన తెలిపారు.

# గౌరవెల్లి ప్రాజెక్టులోకి నీరు విడుదల చేస్తాం

### పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి : ఎమ్మెల్యే





అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : హుస్నాబాద్ ప్రాంతంలోని పచ్చటిపొలాలతో సస్యశ్యామలంగా చేసి రై తాంగం సుఖసంతోషాలతో విలసిల్లాలని తెలంగాణ ప్రభు త్వం కాంక్షించి ఇక్కడి రైతాంగం కోసం నిర్మించిన గౌరవెల్లి ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేసి వారి కాళ్ళుకడుతామని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడతెల సతీష్‌కుమార్ ప్రక టించారు. ఈ మేరకు గౌరవెల్లి ప్రాజెక్టును ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించి రైతులకు అంకితం చేయబోతున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నాడు హుస్నా బాద్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన సర్వసభ్య జరిగింది. ఈ సమావేశానికి శాసనసభ్యులు సతీష్‌కుమార్ హాజరయ్యా రు. ఈ సమావేశానికి ఎంపిపి లకావత్ మానససుభాష్ సభాధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులు హాజరుకాకపోవడంతో ఎంపిపితో పాటు రాము లపల్లి సర్పంచ్ గ ంగం మదన్మోహన్‌రెడ్డి, పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన అధికారులను పలు సమస్యలపై సభ్యులు ప్రశ్నించారు. ఈ సమావేశం మొదటి విద్యాశాఖతో మొదలుకాగా మండల విద్యాశాఖ అధికారి దేశిరెడ్డి పందిల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ 15 మంది విద్యార్థులు ఉండగా విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి ప్రస్తుతం ఆ విద్యార్థుల సంఖ్యను 60కి పెంచారని సభలో సర్పంచ్ రమేష్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం వ్యవసాయశాఖ మండల, డివిజన్ స్థాయి అధికారులు రాక పోగా ఏఈవోను పంపించడాని తీవ్రంగా ఖండించారు. అనంతరం పౌరసరఫరాలశాఖ తరుపున తహశీల్దార్ రవిందర్‌రెడ్డి హాజరుకాగా నూతన పెంచన్లు, రేషన్‌కార్డుల విషయంలో గ్రామాలలో ప్రజలతో తీవ్ర ఇబ్బందులు ఎదు రవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకం లో నూతన రేషన్‌కార్డులు లేకపోవడంతో నూతనంగా వివాహం చేసుకున్న వారికి నష్టం జరుగుతోందని దానికి ప్రత్యామ్నయంగా ఏదోఒకటి చేయాలని సర్పంచ్ రమేష్ తహశీల్ధార్‌కు విన్నవించారు. అంతే కాకుండా ఫించన్ల మంజూరులో పక్షవాతం వైచ్చి వైకల్యంతో బాదపడుతున్న వారికి వికలాంగులుగా గుర్తించి వారికి సైతం ఫించన్లు మంజూరు చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సమీక్ష జరగగా హాజరైన అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ పద్మను ఎంపిపి లకావత్ మానససుభాష్ మందలించారు. తమ పరిధిలో పని చేస్తున్న కొంత మంది ఫీల్డ్ అసిస్టెం ట్‌లు గ్రామాలలో రాజకీయాలు చేస్తూ పంచాయతీలు సృష్టిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో ప్రజా ప్రతినిధుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అనంతరం ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సతీస్‌కు మార్ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సమస్య లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పోతారం, మీర్జాపూర్, తోటపల్లి గ్రామాలకు మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి సర్పం చ్‌లు భూములు ఇచ్చి వెంటనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాలన్నారు. తాము పదవిలో ఉన్నప్పుడు కార్యాల యాల నిర్మాణం చేపడితే గ్రామంలో ఎప్పటికి గుర్తిండి పోతుందన్నారు. ఇక గౌరవెల్లి ప్రాజెక్టు విషయానికి వస్తే కొం త మంది కేవలం రాజకీయం స్వలాభం కోసం హైకోర్టులో వేసిన కేసులు అన్ని ఎత్తివేయబడ్డాయని అయినా ఊరుకో కుండా వారు కేవలం ప్రాజెక్టును అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఎన్‌జిటీలో కేసులు వేసి ఆపుతున్నారని త్వరలోనే ఈ కేసు కూడా కొట్టుడుపోతుందన్నారు. అతి త్వరలోనే ముఖ్యమం త్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నా రు. హుస్నాబాద్ నియోజకవర్గం ఇదివరకు ఇప్పటికి పోలీస్తే ఎంతో అభివృద్ధి చెందిందని ఎప్పుడు ఊహించని విధంగా హుస్నాబాద్‌లో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాలలతో పాటు వివిధ రకాల విద్యాలయాలు తీసుకొ చ్చామన్నారు. ఏది ఏమైనా రాజకీయాలకు అతీతంగా నియోకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని సహ కరించే ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మెన్ ఎడబోయిన రజినితిరు పతిరెడ్డి, తహశీల్ధార్ రవిందర్‌రెడ్డి, ఎంపివొ సత్యనారాయణ తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వివి ధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న గరిమా అగర్వాల్

## దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి : ఓటర్ నమోదు కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు వచ్చిన ధరఖాస్తులను బిఎల్‌వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక నియోజకవర్గ ఎన్నికల అధికారి గరిమా అగర్వాల్ సూచించారు. శుక్రవారం రోజున రానున్న శాసనసభ ఎన్నికల దృశ్య కలెక్టర్ కార్యాలయంలో మిని కాన్ఫిరెన్స్ హాల్‌లో దు బ్బాక నియోజకవర్గ తహశీల్ధార్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అంతే కాకుండా వచ్చిన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో పరిశీలించి బిఎల్‌వోలను ఇంటింటికి పంపించి పరిశీలించాలని ఆదేశించారు. అంతే కాకుండా అడ్రస్ మార్పు, చని పోయిన ఓటర్ల తొలగింపు, నూతన నమోదు వివరా లను లిస్టులో చేర్చాలన్నారు. ప్రతి ధరఖాస్తును కచ్చితంగా పరిశీలించాలనా న్నరు. ఈ కార్యక్రమంలో దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గంలోని తహశీల్ధార్‌లతో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## విద్యార్థిపై కొండముచ్చు దాడి
### తీవ్రంగా గాయపడిన విద్యార్థి

గుమ్మడిదల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులపై కొండముచ్చు దాడి చేసింది. ప్రతిరోజు మాదిరిగానే పాఠశాలకు వచ్చిన విద్యార్థి సుజిత్ (7) సంవత్సరాలు రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చింది. తక్షణమే ఉపాధ్యా యులు స్పందించి సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకపోవడంతో సుమారు 10 కుట్ల వర కు పడ్డాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లా డుతూ పాఠశాలకు సరైన భద్రత లేని మూలంగా రోజు కోతులు, కొండముచ్చులు, కుక్కలు దాడి చేస్తున్నాయని, కనీసం విద్యార్థి, విద్యార్థినీలకు త్రాగునీరు, మూత్రశాల లుకూడా లేక ఇబ్బందులు పడుతున్నారని పలు మార్లు అధికారులకు, నాయకులకు తెలియజేసిన ఫలితం శూన్యంగా ఉందని ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని పాఠశాల చుట్టూ కంచె, త్రాగునీరు, మూత్రశాలల వసతి కల్పించాలని కోరారు.




ఎంపి వెంకట్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న రవిగౌడ్

## ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త): ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్ద శుక్రవారం ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంజాల రవిగౌడ్ మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హైద్రాబాద్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో కలిసినట్లు తెలిపారు. గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయమని, కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, అజ్గర్, సల్మాన్, కొప్పుల రవి, సత్యనారాయణరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### వర్గల్‌లో..

వర్గల్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త): ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శుక్రవారం వర్గల్ మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేటలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్ద కలిసి స్వాగతం పలికారు. ఆయనను కలిసిన వారిలో వర్గల్ నరేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నా యకులు అనిల్‌రెడ్డి, పిట్ల రాజు, పిట్ల కృష్ణ, నందకుమార్, ప్రశాంత్, హరీష్, మహేష్ తదితరులు ఉన్నారు.



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో వర్గల్ కాంగ్రెస్ నేతలు

### రహదారుల విస్తరణకు
## నిధులు మంజూరు
### మంత్రి హరీష్‌రావు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట నియోజకవర్గంలో పలు ఒక వరుస రహదారుల నుంచి రెండు వరుస రహదారుల నిర్మాణాలకు రూ. 30 కోట్ల 65 లక్షల నిధులు మంజూరు వచ్చి నట్లు రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడు తూ సిద్దిపేట నలు దిశలా రహదారుల అభివృద్ధి జరుగుతుం దని..పట్టణానికి సమీప ప్రాంతాలు అన్ని నాలుగు వరుస రహ దారులగా మార్చుకున్నామని తెలిపారు. అదే క్రమంలో గ్రామీణ ప్రాంత రోడ్లను ఒక వరుస నుంచి రెండు వరుస రహదా రులుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. నియోజ కవర్గంలో కొత్తగా మరో మూడు రహదారులను ఒక వరుస నుంచి రెండు వరుసల రహదారులుగా నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు వచ్చినట్లు తెలిపారు. హన్మకొండ రోడ్డు రాజగోపాల్‌పేట గ్రామం నుంచి వయా గోనెపల్లి మీదుగా ఇబ్ర హీంనగర్ కరీంనగర్ రాజీవ్ రహదారి వరకు 8.30 కి.మీ ఒక వరుసగా ఉన్న రహదారిని రెండు వరుసలుగా విస్తరణకు రూ.14 కోట్ల 50 లక్షలు, ఇబ్రహీంనగర్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం కిష్టసారగ్ నుంచి సిద్దిపేట బై పాస్ రోడ్డులోని టిటిసి భవన్ వరకు 2.20 కి.మీ ఉన్న ఒక వరుస రహదారిని రెండు వరుల రహదారిగా విస్తరించడానికి రూ.3 కోట్ల 65 లక్షలు, చిన్నకో డూరు మండలం గంగాపూర్ గ్రామం నుంచి విఠలాపూర్ వరకు 5.80 కి.మీ ఒక వరుసగా ఉన్న రహదారిని రెండు వరుస లుగా విస్తరణ చేయడానికి రూ.12 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు వచ్చినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.

## తాళం వేశారు..
## సీజ్ చేయడం మరిచారు
### అధికారుల తీరుపై భక్తుల ఆగ్రహం





ఏడుపాలయ వనదుర్గా భవాని ఆలయ హుండీకి తాళం వేసి సీజ్ చేయడాన్ని మరిచిన అధికారులు

పాపన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: తాళం వేశారు, గొళ్లెం మరిచారు అన్న చందంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడు పాయల వనదుర్గా భవాని ఆలయ అధికారులు వ్యవహరించడం పట్ల భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి అక్రమాలపై ఏడుపాయల అధికారులు తీరు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయినా ఆలయ అధికారుల తీరులో మార్పు రావడం రాకపోవడం విస్మయాన్ని కల్గిస్తోంది. సింగూ రు నీరు ఆలయం ముందు నుంచి ప్రవహిస్తుండటంతో ప్రధాన ఆలయాన్ని అర్చకులు మూసివేసి రాజగోపురంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధి తమే. రాజగోపురంలోనే ఏర్పాటు చేసిన హుం డీని ఏర్పాటు చేసి తాళం అయితే వేశారు కాని తాళంపై సీల్‌చే యడాన్ని అధికారులు మరిచిపోయారు. హుండీకి సీల్ వేయడం మరిచా రా లేక ఉద్దేశపూర్వకం గానే సీల్ వేయలేదా అని భక్తులు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ హుండీకి సీల్ వేయకుంటే భక్తులు అమ్మవారికి సమర్పించుకున్న కానుకలు దోచుకునే అవకాశాలు ఉంటాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### దొంగతనం కేసులో
## కుటుంబ సభ్యుల రిమాండ్
### -భార్యభర్తలు, కొడుకులకు రిమాండ్

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: దొంగతనమే పనిగా పెట్టుకున్న ఆ కుటుంబ సభ్యులు కటకటాలపాలయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ కథనం ప్రకారం... సంగారెడ్డి, కొండాపూర్, హత్నూర పోలీసు ఠాణాల పరిధిలో పలు మార్లు దొంగతనాలు చేస్తూ జైలు పాలైయినా తీరు మారక మరో మారు జైలు ఊసలు లెక్కపెట్టాల్సి వచ్చిం ది. జిల్లా కేంద్రమైన సంరెడ్డి పట్టణం రాజంపేటకు చెందిన మా ర్ల యాదగిరి (43) 19 సంవత్సరాల వయసు నుంచే జ ల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు అలవాటు పడ్డాడన్నా రు. పలు మార్లు దొంగతనాలకు పాల్పడటంతో 2001లో కేసి షీట్‌ను సైతం ఓపెన్ చేసినట్టు తెలిపారు. సదాశివపేట ఠాణా పరిధిలో 16 చోట్ల దొంగతనాలు చేయగా కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. జైలు నుంచి విడుదల అయ్యాక 2022 సంవత్సరం నుంచి తన భార్య సహకారం, కొడుకును దొంగత నాలకు ప్రోత్సాహిస్తూ చోరీలు చేయడం ఆరంభించాడన్నారు. దొంగతనం చేసిన సొమ్మును బంగారం దుకాణాల్లో కుటుంబ సభ్యులు అమ్ముకునేవారన్నారు. సంగారెడ్డి, కొండాపూర్, హ త్నూర ఠాణాల పరిధిలో కుటుంబ సభ్యులపై 12 దొంగతనాల కేసులు నమోదయిఉన్నట్లు వివరించారు. ఆగస్టు 30వ తారీఖు న పట్టణంలోని అయ్యప్ప కాలనీలో తాళము వేసిన ఇంట్లో తలుపులు పగలగొట్టి, బీరువా తాళులు విరగొట్టి బంగారు ఆభరణాలను, నగదును దోచుకున్నారన్నారు. పలు దొంగత నాల కేసుల్లో భార్య, భర్త, కుమారుడిపై ఈ నెల 8న అరెస్టు చేసి దొంత సొత్తు (46 తులాల బంగారం-అయ్యప్ప కాలనీలో కేసులోనిది), పాత కేసుల్లో మరో (17 తులాల బంగారం, ఒకటిన్నర కిలో వెండి, 5వేల రూపాయలన నగదును స్వాధీ నం చేసుకున్నామన్నారు. ముగ్గురు కుటుంబ సభ్యులను శుక్ర వారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు.

# ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి

### అడిషనల్ డిసిపి అందె శ్రీనివాసరావు

ములుగు/జగదేవ్‌పూర్/మర్కుక్/వర్గల్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త): ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సంబంధిత గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అడిషనల్ డిసిపి అందె శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం ములుగు, జగదేవ్‌పూర్, మర్కుక్, వర్గల్ మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను గజ్వేల్ ఎసిపి రమేష్, రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి, స్థానిక ఎస్ఐలతో కలిసి సందర్శిం చారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఉన్న విద్యుత్, కాంపౌండ్‌వాల్, టాయిలె ట్స్, ర్యాంపు తదితర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటు యొక్క విలువ, దాని ప్రాముఖ్యత గురించి సంబంధిత గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్నికల గురించి ముందస్తు ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. బార్డర్ జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలని, సంబంధిత పోలీస్ అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని, ఎన్నికలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని షేర్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు, జగదేవ్ పూర్, మర్కుక్, గౌరారం ఎస్ఐలు విజయ్‌కుమార్, చంద్రమోహన్, శంకర్, విజయభాస్క ర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





ములుగులో పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న అడిషనల్ డిసిపి శ్రీనివాసరావు

## ఓటరు లిస్టులో పేర్లు పరిశీలించుకోవాలి



ఇంటింటికి వెళ్లి ఓటరులిస్ట్ పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: ఓటర్లు ఓటర్ లిస్ట్‌లో పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ తెలిపారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్ళి ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాను వారికందించి వివరాలు తెలుసుకున్నారు. ఓటరు లిస్ట్‌లో పేర్లులేని వారు వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు వారికి సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ ఓటుహక్కును కలిగి ఉండడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని అన్నారు. ఇప్పుడు పరిశీలించుకోకపోతే తరువాత ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, ముక్క మొక్కల నర్సింగ్‌రావు, వెంకటరమణ, బాబు, లావణ్య, మధు, దుర్గా, అమృతం, లక్ష్మీ, సరిత పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌డిపి అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ఎన్ఎన్‌డిపి అధికారులతో శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. అధికారులతో ఎమ్మెల్యే అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న నాలా పనులపై సమీక్షా చేయడం జరిగింది. హుస్సేన్‌సాగర్ సర్ఫ్లు నాలా ప్రాజెక్టుకు వచ్చే 33 కోట్ల 15 లక్షల నిధులపై చర్చించడం జరిగింది.

## ప్రజావసరాలను తీరుస్తున్నాం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



పాదయాత్రలో కార్పొరేటర్

అల్వాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధిని కొనసాగిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని బచ్‌పన్ పాఠశాల లైన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర చేశారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలుతో పాటుగా పారిశుధ్య నిర్వహణను మెరుగు పరచాలని స్థానికులు కార్పొరేటర్‌ను కోరారు. సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ లక్ష్మీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, చందు, శేఖర్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న పరశరామ్



అడ్డగుట్ట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.పరశరామ్ గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పరశరామ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దేశంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు కంటోన్మెంట్ ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి తాను ఎంతో కృషి చేశానన్నారు. వచ్చే ఎన్నికల్లో తమకు టికెట్ ఇస్తే బారీ మెజార్టీతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు.

## ఇద్దరు ఉపాధ్యాయులు, సిబ్బందికి వేతనం చెల్లింపు




వేతనాన్ని అందజేస్తున్న శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెపిహెచ్‌బి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో బోధన చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు, ఓ సిబ్బందికి వేతనాన్ని చెల్లించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్ శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యంశ్రీరంగంని కోరారు. శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్ట్ నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా పాఠశాలలో శుక్రవారం అందించారు.

## కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్‌లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదింటి ఆడపడుచు పెళ్లికి రూ. 1 లక్ష 116 ఆర్థిక సహాయాన్ని అందిసస్తున్న ఏకైకరాష్ట్రం తెలంగాణ అన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలు అమలౌతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్దార్ అశోక్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు నళిని కిరణ్, అనితా ప్రభాకర్, లోకనాథం, పి.శ్యామ్‌కుమార్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నరిసింహ ముదిరాజ్, బిఆర్ఎస్‌నేతలు సదానంద్ గౌడ్, పనస సంతోష్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బిజెపి టికెట్ కోసం శారద మల్లేష్ దరఖాస్తు



తార్నాక, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : సికింద్రాబాద్ శాంతినగర్‌కు చెందిన శారధా మల్లేష్ సికింద్రాబాద్ నియోజకవర్గం భాజపా టికెట్ కోసం ఆ పార్టీ నాయకత్వానికి ధర ఖాస్తు చేసుకున్నారు. బిజేపీ మహాంకాళి జిల్లా బిజేపీ అది కారం ప్రతినిధిగా కొనసాగు తున్న శారధా మల్లేష్ నగరం లోని ఆ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందజేశారు. నియోజక వర్గం వాస్తవ్యురాలినని తనకు టికెక్ కెటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు చేసిన సేవలను , పార్టీకి చేసిన సేవలను గర్తించుకొని తనకు టికెట్ ఇవ్వాలని కోరారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తాను అతితక్కువ మెజార్టీతో ఓడిపోవడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సేవందించానని, దత్తాత్రేయ హాయాంలో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగందిన్నారు. అదేవిదంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వార చేపించిన అభివృద్ధి పనులకు గుర్తింపుగా నాకు అవకాశం ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కోనట్లు చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను సామాన్యురాలినైనా తాను ఓడించ గలననే ఆత్మవిస్వాసం తనకు ఉందన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న బిజెపి



సీనియర్ బిజెపి నాయకులు రమేష్ యాదవ్ ధరఖాస్తును అందజేస్తున్న దృశ్యం

చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని భాగ్యనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బత్తుల రమేష్ యాదవ్ అన్నారు.పాతబస్తీ గౌలిపుర డివిజన్‌కు చెందిన బిజెపి నాయకులు రమేష్ యాదవ్ యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి టిక్కెట్‌ను తనకు కేటాయించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్రజీ,బిజెపి నాయకులు దాసరి మల్లేశంలకు తన ధరఖాస్తును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీలో గత ముప్పై నాలుగు సంవత్సరాలు నుంచి బిజెపి పార్టీ కోసం పని చేస్తున్నానని,తనకు అవకాశం కల్పించాలని తెలిపారు.బిజెపి నాయకులు నర్సింగ్,మహేష్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఐదు ద్విచక్ర వాహనాలు దగ్ధం

చార్మినార్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త : షార్ట్ సర్క్యూట్ కారణంగా ఐదు ద్విచక్ర వాహనాలు కాలి పోయిన సంఘటన శుక్రవారం పాతబస్తీ హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరెడ్డి కథనం ప్రకారం.. ఘాన్సీ బజార్‌లోని సుందర్‌లాల్ అండ్ రతన్‌లాల్ ఇంటి గ్రౌండ్ ఆవరణలో వాహనాల కోసం పార్కింగ్ ఉంది. పార్కింగ్‌లో ఐదు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి ఉన్నాయి.కాగా శుక్రవారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరగటంతో ఐదు ద్విచక్ర కాలిపోయాయి.షార్క్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫ్యాన్సీ నంబర్‌ల ఆదాయం రూ,36 లక్షల 45వేలు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : మేడ్చల్ రవాణాశాఖ ఆదాయం ఫ్యాన్సీ నంబర్‌లపై టాప్‌గేర్‌లో దూసుకెళ్ళింది. శుక్రవారం విడుదలైన ఫ్యాన్సీ నంబర్‌లపై ఒక్కరోజే రూ,36లక్షల45వేల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. దీనిలో అత్యధికంగా 9999 అనే నంబర్‌కు రూ,9,99,999 రూపాయలు పలికింది. వెంకటప్రణీత్ దెవ లపర్స్ నుండి 9999నంబర్‌ను దక్కించు కున్నారు. మిగతా ఆయా ఫ్యాన్సీ నంబర్ల నుండి రూ,26లక్షల 45వేల ఆదాయం సమకూరినట్లు మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి కిషన్ తెలిపారు.

## దివ్యాంగులు స్వయం ఉపాధి అకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

అల్వాల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: దివ్యాంగులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని అల్వాల్ సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దివ్యాంగుల స్వయం ఉపాధి వ్యవస్థాపక అభివృద్ధి(ఐడియా) కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఓల్డ్‌అల్వాల్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డిసి హాజరయ్యారు. దివ్యాంగులు వ్యాపారంలో ప్రావీణ్యత సాధించడానికి ఐడియా సంస్థ వారు ఇచ్చే శిక్షణలో పాలు పంచుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. జిహెచ్ఎంసి పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలలో సంస్థ చైర్మన్ వినీత్‌తో పాటుగా మూర్తి, చంద్రమౌళి, రాహుల్‌రావు, కాశీనాథ్, కృష్ణనాయక్, ప్రకాష్, వినయ్ పాల్గొన్నారు.

## బేగంపేట వరద ముంపు బాధితులకు 5లక్షల రూపాయల నష్ట పరిహారం అందించాలి

**తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమా**

బేగంపేట సెప్టెంబరు 8,ప్రభాతవార్త : ఇటీవల నగరంలో కురిసిన భారీ వర్షాలకు సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడీ,రాంగోపాల్‌పేట డివిజన్,మోండా డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇండ్లలోకి మురుగు,వరద నీరు చేరిందని,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని,తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ డిమాండ్ చేసారు.సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తలసాని ఈ విషయంలో మౌనం వహించడాన్ని ఆమె తప్పుపట్టారు.శుక్రవారం విదేశాల నుంచి నగరానికి వచ్చిన మంత్రి కేటీఆర్ ను కల్సిన మంత్రి ముంపుకు గురైన ప్రాంతాల ప్రజల గురించి ప్రస్తావించకపోవడం,వారిని పట్టించుకోకపోవడాన్ని ఆక్షేపించారు.బ్రాహ్మణవాడీ ప్రాంతంలో సుమారు 200పైగా ఇళ్లు ముంపుకు గురయ్యాయని, వారికి వెంటనే ప్రభుత్వం 5లక్షల రూపాయల నష్ట పరిహారం కింద అందజేసి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేసారు. మంత్రి ప్రజల సమస్యలపై స్పందించకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

సైదాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి జి.శంకర్ రాజు అన్నారు. చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాప్‌లైన్, ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగం, రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణల గురించి వివరించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధల గురించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్ప, టిటిఐ హెచ్‌సి శ్రీధర్, కృష్ణ, ప్రసాద్, చిరంజీవి, ఎన్ఎస్ఎస్ విభాగాలు, కళాశాల సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సగర భగీరథ ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమిపూజ గోడపత్రిక ఆవిష్కరణ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కోకాపేట వద్ద ఈనెల 11వ తేదీన సగర భగీరథ ఆత్మ గౌరవ భవన నిర్మాణ పూజా కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికలను శుక్రవారం వెంటకేశ్వరనగర్ సగర సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. సగర సంఘం అధ్యక్షులు ఆర్.కె దయాసాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సాగర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సాగిన శ్రీకృష్టామి వేడుకలు

**అలరించిన చిన్నారుల నృత్యాలు, పెద్దల భజనలు**



వేణుగోపాల స్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో మెప్పించిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

నార్సింగి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని మంచిరేవుల గ్రామంలో ఉన్న మహిమాన్విత వేణుగోపాల స్వామి ఆలయంలో "శ్రీకృష్ణాష్టమి" వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య 108.కలశాలతో వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వయోజనులంతా తబలా, తాళం, వీణలను పెట్టుకొని లయబద్దంగా, రాగ యుక్తంగా శ్రీకృష్ణుడి లీలామృతంను భజన పాటల్లో ఆలపించారు. వీరికి భక్తజనులు సైతం గొంతు కలిపి భజన పాటలు పాడడంతో ఆలయ ప్రాంగాణమంతా భక్తిరసామృతంలో మునిగి తేలింది. అనంతరం చిన్నారులు చేసిన శ్రీకృష్ణుడి జీవితంలోని ప్రధాన ఘట్టాల నృత్యాలు, భరతనాట్యం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అచ్చం బృందావనంలోని చిన్ని కృష్ణుడు, గోపికల వలే చిన్నారులు వేషధారణలు ధరించి చేసిన నృత్య, నాటికలు భక్తులను మైమరిపించాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మేకల వెంకటేష్ యాదవ్,కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు గోపాల గణేష్, కృష్ణభగువాన్‌రెడ్డి, దొబ్బ లక్ష్మణ్, పొన్న రమేష్, దొబ్బ భాస్కర్, శ్రీనివాస్, శివరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తా

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్ జూపల్లి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తానని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే మాధరవం కృష్ణారావు కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఏ.వీ.బిపురం కాలనీ, మైత్రినగర్ కాలనీ, విజ్ఞాన్పురి కాలనీలలో స్థానిక కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రజలు కృష్ణారావుకు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంనటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ప్రజలు అభివృద్ధివైపు చూడాలని మాయమాటలు చెప్పే నేతల పట్ల ఆకర్షితులు కావద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు స్థానిక నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మజీ మున్సిపల్ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు ఆశీర్వాదం తీసుకుంటున్న వడ్డేపల్లి

## కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం వడ్డేపల్లి రాజేశ్వరరావు దరఖాస్తు చేసుకున్నారు. అంతకుముందు కూకట్‌పల్లిలో బిజెపి మాజీ మున్సిపల్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు సిహెచ్ హనుమంతరావు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు బీజెవైఎం కార్యకర్తలతో కలిసి తరలి వెళ్ళి దరఖాస్తు చేసుకున్నారు.

## రోడ్డు నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం


**కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్**



పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : నాచారం న్యూ అంబేద్కర్ నగర్‌లో మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు త్వరలో ప్రారంబిస్తామని కార్పోరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పనులకు ముందు మిగిలి ఉన్న డ్రైనేజీ నిర్మాణం పనులను శుక్రవారం కార్పోరేటర్ అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను అంచెలంచెలుగా అభివృద్ధి చేసేం దుకు ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కురపాక అంజి, షర్ఫుద్దీన్, హరి ప్రసాద్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులుగా బొమ్మిడాల లక్షన్



కుత్బుల్లాపూర్‌కు చెందిన బొమ్మిడాల లక్షన్ బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులుగా నియామకపత్రం అందుకుంటున్న దృశం

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్‌కు చెందిన భారతీయ జనతాపార్టీ నాయకుడికి పెద్దనజరానా లభించింది. భారతీయ జనతాపార్టీకి చెందిన నాయకుడి సేవలు గుర్తించిన పార్టీ అధిష్టానం రాష్ట్ర కార్యవర్గంలోని ఒబిసి సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులను అందజేసింది. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్.ఎస్.మల్లారెడ్డి చేతుల మీదుగా బొమ్మిడాల లక్షన్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా బొమ్మిడాల లక్ష్మన్ మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన బాధ్యతను మరింత సమర్థంగా నెరవేర్చి పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తానని అన్నారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి: కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మినగర్‌లోని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం భవనం పనులకు కారొప్రేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యతను పాటించాలని సూచించారు.

## స్థానిక సంస్థల మాజీ ప్రతినిధులకు గౌరవ వేతనం చెల్లించాలి

**తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు మేడి శంకర్**

ధర్నాచౌక్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త: స్థానిక సంస్థల మాజీ ప్రతినిధులకు గౌరవవేతనం చెల్లించాలని తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు మేడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇందిరాపార్కు వద్ద ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ ప్రజా ప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీలు, కౌన్సిలర్స్ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికి హెల్త్ కార్డులు జారీ చేసి, మూడు లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందచేయాలని, వీరిని ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో తమ కార్యాలయం కోసం ప్రభుత్వ భూమితో భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకంలో అవకాశం ఇవ్వాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా ఐదు లక్షల వరకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాదనకై అక్టోబర్ 1, 2 తేదీలలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. ఈ దీక్షకు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్‌లు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సంతోషిమాతను దర్శించుకున్న మంత్రి తలసాని



బేగంపేట సెప్టెంబరు 8,ప్రభాతవార్త : శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా రాంగోపాల్‌పేట డివిజన్ జీరాలో ఉన్న శ్రీసంతోషిమాత అమ్మ వారిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా మంత్రికి ఆలయ పండి తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు.ఆ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌రాజు,ఆలయ అధ్యక్షులు మనోజ్ కుమార్,సభ్యులు ప్రేమ్ కుమార్,కృష్ణం రాజు,కుమార్‌యాదవ్,అరుణాగౌడ్,అనుపమ, అంజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును గడువులోగా సద్వినియోగం చేసుకోవాలి

**జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ వి.ప్రశాంతి**

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త : నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ ఆఫీసర్, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమీషనర్ వి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. ఓటర్ నమోదు చాలా సులవైన ప్రక్రియ అని, ఈ నెల 19తో ఓటరు నమోదు ముగియనున్నదని, గడువులోగా యువత దరఖాస్తు చేసుకోవాలని, మొబైల్‌లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, సరియైన ధ్రువపత్రాలతో, సరియైన వివరాలతో అప్లోడ్ చేసుకోవాలని ఆమె సూచించారు. అన్ని అర్హతలు ఉండి సకాలంలో దరఖాస్తు చేసుకోలేకపోతే ఓటు హక్కును కోల్పోయే అవకాశముందన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఓటరు నమోదులో సందేహాలుంటే బూత్ స్థాయిలో జిహెచ్ఎంసి సిబ్బందితో ఎన్నికల హెల్ప లైన్‌ల సెంటర్‌లలో సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ప్రశాంతి అన్నారు. ఓటర్‌గా దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో స్వయంగా కూడా తెలుసుకోవచ్చునని తెలిపారు. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఓటర్‌లకు ఒక ప్రయోజనమున్నదని వివరాలన్ని ఎన్నికల అధికారి మెయిన్‌లిస్ట్‌లోనే ప్రచురిస్తామని, తద్వారా ఓటింగ్ సమయంలో ఓటర్లకు సులువవుతుందని వి.ప్రశాంతి వెల్లడించారు.

## శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం : సంతోష్ యాదవ్

అడ్డగుట్ట,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: శ్రీ క్రిష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీన శ్రీ క్రిష్ణ రథయాత్ర ఊరేగింపు బారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కంటోన్మెంట్ నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు, సుబ్రమణ్య స్వామి దేవాలయంచైర్మన్ సి.సంతోష్ యాదవ్ తెలిపారు. మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి మారేడ్‌పల్లిలో శ్రీ క్రిష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని రథయాత్ర ఊరేగింపును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 9న నిర్వహించే రథయాత్ర వేడుకలకు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని ఆయన తెలిపారు.

## ఎన్నికల హామీ ఒక్కటి నిలబెట్టుకొని కేసీఆర్: అందేల

ఎల్.బి.నగర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా గత తొమ్మిది సంవత్సరాలు కాలంగా నెరవేర్చలేదని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములుయాదవ్ ఆరంభించారు. ఆర్కేపురం డివిజన్ సౌభాగ్యపురంకాలనీలో శుక్రవారం స్థానిక బీజేపీ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి ప్రధాని మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, దేశసంక్షేమాన్ని వివరిస్తూ మోడీ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ధీరజ్‌రెడ్డి, పిట్ట ఉపేందర్‌రెడ్డి, ముంత రాములు, సిద్దూముదిరాజ్, వెంకటరెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్, కరుణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బిజెపి నాయకులు డి.ఆనంద్‌గుప్త బహదూర్‌పుర నియోజకవర్గం బిజెపి టిక్కెట్‌ను కేటాయించాలని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ధరఖాస్తు అందజేస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**కంగ్టి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని గాజులాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన మాల మారుతి, మాల బాలు, మాల శంకర్, మాదిగ మాణిక్, మాల మాణిక్, మాదిగ గంగారం, మాదిగ అర్జున్, మాదిగ డేవిడ్‌లు తమ కుటుంబ సభ్యులతో కలిసి బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. ముఠా రాజకీయాలకు పలు కుటుంబాలు రోడ్డు పాలయినట్లు విచారం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డిని మూడవ మారు శాసన సభ్యులుగా గెలిపించుకుని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు సంతోష్‌పాటిల్, నాయకులు క్ర రమేష్ చౌహాన్, సొందలే రామప్ప, మాదిగ శరణప్ప, అలిగే ప్రకాశ్, అలిగే జైపాల్, మక్క రాజు, మాల మధు, సొందలే రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కురుమలకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, సెప్టెంబర 8, ప్రభాతవార్త:** మండలంలోని వల్లూర్ గ్రామానికి చెందిన కురుమ యాదవులకు నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి రెండవ విడత గొర్రెలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామానికి చెందిన గొల్లలు అందుకున్న 12 యూనిట్ల గొర్రెలను సాకుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని పేర్కొన్నారు. గొర్రెలు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేత్రి పండరి, కురుమ సంఘం నాయకులు మల్‌గొండ, క్రిష్ణ, ప్రసాద్, పశువైద్యసిబ్బంది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అమృతయ్య కుటుంబాన్ని పరామర్శించిన త్రిష



గంగోజిపేటలో అమృతయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న త్రిష దమోదర్

**చౌటకూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తిరిగిరాని లోకాలకు చేరుకున్న మండలంలోని గంగోజిపేటకు చెందిన కాశపాగ అమృతయ్య కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా తనయ కాంగ్రెస్ నాయకురాలు త్రిష దామోదర్ శుక్రవారం పరామర్శించారు. అమృతయ్య కుమారులకు మనో ధైర్యం చెబుతూ తామున్నామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, గ్రామ కమిటి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బాలగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా, నాయకులు జమాల్ సాబ్, మజార్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, నాయకులు సమ్మయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

### -డీలర్ల సంఘం మండల అధ్యక్షులు సంగ్‌శెట్టి




విలేఖరులతో మాట్లాడుతున్న రేషన్ డీలర్లు

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని డీలర్ల సంఘం మండల అధ్యక్షులు గడ్డె సంగ్‌శెట్టి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో స్థానిక విలేఖరులతో సంగ్‌శెట్టి మాట్లాడుతూ తమకు రావాల్సిన 4నెలల కమీషన్‌లను వెంటనే అందచేయాలన్నారు. పెంచిన కమీషన్‌కు సంబంధించి జిఓను జారీ చేయాలన్నారు. గోదాం నుంచి వచ్చే బియ్య సంచులలో తూకం సరిగ్గా వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సంగ్‌శెట్టి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు కుషల్‌రావు, మల్లికార్జున్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల బరువు కాదు.. బహుమానం

**నార్సింగి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** నార్సింగి మండల కేంద్రానికి చెందిన ఎర్రగొల్ల సుస్మిత, హరీష్‌ల దంపతులకు ఆడబిడ్డ జన్మించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, టీపీసీసీ అధికార ప్రతినిధి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తికగౌడ్ ఆదేశాల మేరకు వారిని కలిసి ఇందిరమ్మ తోబుట్టు కార్యక్రమంలో బాగంగా టీం కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడబిడ్డకు బేబి కిట్, బేబి డ్రెస్ 5 వేల రూపాయల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మరి రవీందర్, బీమగారి కిషన్, బిక్షపతి, అబ్దుల్ కుర్షిద్‌ఖాన్, ముజీబ్, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కర్నల్ శ్రీనివాసరావు, ఐరేని సాయితేజగౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేస్తున్న దృశ్యం



వాహనాల విడిభాగాల దృశ్యం

## వాహనాల విడిభాగాల వేలం సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ శ్వేత

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :** పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లలో పాడైపోయిన వాహనాల విడి భాగాల వేలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ శ్వేత ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో వాహనాలకు వాడిన పాత టైర్లు, బ్యాటరీలు, వాహనాల విడిభాగాలు ఈనెల 12 మంగళవారం రోజున సిఆర్ హెడ్ క్వార్టర్ పెద్ద కోడూరు గ్రామ శివారులో వేలం జరుగుతోందన్నారు. ఇందుకు గాను కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ చైర్మెన్‌గా అడిషనల్ డిసిపి అడ్మిన్ సుభాష్‌చంద్రబోస్, వైస్ చైర్మెన్ సిద్దిపేట ఎసిపి సురేందర్‌రెడ్డి, కమిటి మెంబర్లుగా యంటివో ఆర్ఐ ధరణికుమార్‌లను నియమించినట్లు తెలిపారు. ఈ వేలం మంగళవారం ఉదయం 9గంటలకు ప్రారంభమౌతుందని ఆసక్తి గల వారు హాజరుకావాలని సూచించారు.

## కుర్తివాడలో ఉచిత వైద్య శిబిరం



కుర్తివాడలో ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

**పాపన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుర్తివాడలో సత్య సాయి సేవా సమితి, గ్లోబల్ ట్రస్ట్ సౌజన్యతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు చేరుకుని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు ఉచితంగా మందు బిళ్లలు అందించారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు చికిత్సలు చేసిన డాక్టర్, సిబ్బందికి గ్రామ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు



బిఆర్ఎస్‌లో చేరిన వారికి ఖండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**మునిపల్లి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీల నాయకులు శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని మక్తక్యాసారం, ముగ్దుంపల్లి, ఇబ్రహింపూర్ గ్రామాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతరసాయికుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. మగ్దుంపల్లి కి చెందిన బిజెపి మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు నయిమ్, టిడిపి రాష్ట్ర యువత కార్యదర్శి ఇంతియాజ్, వార్డు సభ్యులు మోహన్, బొంతపల్లి శీను, ఇర్ఫాన్, మోసిన్ మహేందర్‌గౌడ్ (సుమారుగా వంద మంది వరకు) పార్టీలో చేరారని బిఆర్ఎస్ నాయకులు పైతర సాయికుమార్, విజయ్‌కుమార్‌లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు గడ్డం భాస్కర్, రామకృష్ణ, నాగేశ్, ఆనంద్, నాగిశెట్టి, మాజీ సర్పంచ్ విఠల్, గోపాల్, కిష్టయ్య, ఉశయ్య, దావీద్, నాగన్న, కుర్షిత్, సిరాజుద్దీన్, మోహిన్, శేఖర్, జంషీద్ తదితరులు పాల్గొన్నారు.

## చక్కర కర్మాగార పరిరక్షణకు ఉద్యమిద్దాం

### చెరుకు రైతుల సమస్యలు తీర్చుకుందాం



చెరుకు రైతు సమస్యల పరిష్కారానికి చర్చిస్తున్న రైతులు

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ట్రైడెంట్ చక్కర కర్మాగార పరిరక్షణ కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని, చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించుకునేందు కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని చెరుకు రైతులు నిర్ణయించుకున్నారు. శుక్రవారం పట్టణంలోని పివిఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ చెరుకు రైతులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కర్మాగార పరిరక్షణకు, చెరుకు రైతులు బకాయిలు బిల్లులు వసూలుకు, కర్మాగార కార్మికుల భద్రత తదితర సమస్యలపై రైతులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 12వ తారీఖున చెరుకు రైతులు, రైతులు, కర్మాగార కార్మికులతో కలసి జహీరాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించాలని రైతులు తీర్మానించుకున్నట్లు రైతు నాయకులు కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్ దరించిన ఫైన్ విధించారని సిపికి ఫిర్యాదు చేసిన బాధితుడు

**చేర్యాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** హెల్మెట్ ధరించి ద్వీచక్రవాహనం నడిపిన విత్‌అవుట్ హెల్మెట్ అని ఫోటోలు కొడుతూ వాహనాదారులకు పోలీసులు అకారణంగా జరిమానా విధిస్తున్నారని శుక్రవారం ఓ బాధితుడు జిల్లా పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సుంకరి పర్శరాములు హెల్మెట్ ధరించి తన ద్వీచక్రవాహనంపై ఈనెల 5న సిద్ధిపేట నుండి చేర్యాలకు వస్తున్న క్రమంలో ఎలికట్టె పరిధిలో శ్రీకృప ఫార్మసీ కళాశాల వద్ద పోలీసు సిబ్బంది తనను ఆపి వివరాలు అడగడంతో వివరాలు తెలిపి వెళ్ళిపోయిన అనంతరం హెల్మెట్ ధరించలేదని అకారణంగా తనపై జరిమాన విధించారని చలాన్ వచ్చినట్లు తెలిపారు. దీంతో కొంత మంది పోలీసు సిబ్బంది వారి ఇష్టారాజ్యంగా వ్యవహరించి వాహనాదారులకు చాలాన్లు విధిస్తున్నారని బాధితుడు సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనర్‌కు పిర్యాధు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అకారణంగా చాలాన్లు వేస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

### అక్టోబర్ 4 నుంచి మధ్య ట్రేడ్ ఫెయిర్

విందర్జీ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుంచి చెన్నైలోని ట్రేడ్ సెంటర్లో ట్రేడ్ ఫెయిర్ జరుగనుంది. ఈ ట్రేడ్ ఫెయిర్‌ల్లో వాణిజ్య ప్రదర్శనతో పాటు విండ్ ఎనర్జీకి అంకితం చేశారు. ఇందులో టెక్నాలజీ ఆవిష్కరణల ఆవశ్యకత వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి పరిశ్రమ నాయకులు విధాన రూపకర్తలు పెట్టుబడిదారులు ఆవిష్కర్తలను ఒకచోట చేర్చుతుంది. ఎగ్జిబిషన్ ప్రాంతం కాన్ఫరెన్స్‌లలో ఈ ఈవెంట్ ఆలోచనాపరులు గేమ్ ఛేంజర్లకు అసమానమైన సమావేశంగా నిలుస్తుంది.



విలేఖరులకు వివరాలు వెల్లడిస్తున్న సిఐ నరేందర్‌రెడ్డి

## 58 కిలోల ఎండుగంజాయి పట్టివేత

**రామచంద్రాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిషేదించిన ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డ సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ఇక్రిశాట్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. రామచంద్రాపురం సిఐ నరేందర్‌రెడ్డి శుక్రవాసం సాయంత్రం పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సిఐ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం... మహారాష్ట్రకు చెందిన దీరజ్ మున్నాల జైస్వాల్, ప్రశాంత్ సంజయ్ షిండేలు అరుకు ప్రాంతం నుంచి మహారాష్ట్రంకు ఇన్నోవా వాహనంలో 58.5 కిలోల ఎండు గంజాయి (11లక్షల 70వేల విలువ)ని తరలిస్తుండగా ఇక్రిశాట్ వద్ద రామచంద్రాపురం పోలీసులు ఎస్ఓటి సిబ్బంది వాహనాన్ని తనిఖీ చేసి ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ నరేందర్‌రెడ్డి వివరించారు. సమావేశంలో ఎస్ఓటి రాహుల్ దేవ్, ఎస్ఐలు శశికాంత్‌రెడ్డి, వెంకట్, ఎస్ఓటి ఎస్ఐ సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## నేరెడిగుంటలో పత్తిపంట పరిశీలన



పత్తిని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**జోగిపేట, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** గత కొద్దిరోజులుగా వర్షాలు పడుతుండటంతో పత్తి పంటలో నిలిచిన నీళ్లను రైతులు తొలగించాలని అందోలు మండల ఏవో విజయరత్న అన్నారు. శుక్రవారంనాడు ఆమె మండల పరిధిలోని నేరెడిగుంటలో పత్తి పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పత్తి చేళలో నీళ్ల తొలగింపునకు కాల్వలు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాలు ఆగిన తరువాత కాపర్ ఆక్సిక్లోరైడ్‌ను నీటితో కలిపి వేరు వ్యవస్థ తడిచేలా పిచికారి చేయాలన్నారు. భూమిలో నీరు నిల్వ ఉండటం వల్ల మొక్క సూక్ష్మ పోషకాలు తీసుకోదని, అందుకని ఫార్ములా 4, లేదా 6 కలిపి పిచికారి చేసుకోవాలన సూచించారు. ఈ సందర్భంగా ఆమె వెంబడి ఏఇవో శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి సభ్యులు నారాయణ, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



అందోలులో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న దృశ్యం

**జోగిపేట, సెప్టెంబర్08, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఉపాధ్యాయ సంఘాలు తన దృష్టికి తీసుకువచ్చిన పలు ముఖ్యమైన విషయాలు సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకుపోతానని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. శుక్రవారంనాడు జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రికూడా ఉపాధ్యాయుడని, ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలు తనకు బాగా తెలుసన్నారు. ప్రస్తుతం సిపిఎస్ రద్దు, ప్రమోషన్లు ముఖ్యంగా సిఎం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అనంతరం నియోజకవర్గంలోని 135 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పోరే షన్ ఛైర్మెన్ మఠం బిక్షపతి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు మాణయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు మానుకోవాలి



మాట్లాడుతున్న జైభీమ్ నాయకులు

**రామాయంపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**
ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు మానుకోవాలని జైభీమ్ నాయకులు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో జైభీమ్ నాయకులు శుక్రవారం నాడు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రసిద్దిగాంచిన ఏడుపాలయ వనదుర్గా భవాని అమ్మవారి ఆలయంలో బంగారం విషయంలో తప్పులు చేసిన వ్యక్తులను వదిలి స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి భర్త దేవేందర్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, ప్రతి పక్షాలు నిజానిజాలు తెలుసుకోని మాట్లాడాలన్నారు. ఈవో శ్రీనివాసులు తప్పు చేస్తే దేవేందర్‌రెడ్డి ఎమ్మెల్యే మీద ప్రతిపక్ష పార్టీలు కుట్రతో నిందలు వేయడం సరైంది కాదన్నారు. ముచ్చటగా మూడోసారి స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి పార్టీ టికెట్ కేటాయించడం జీర్ణించుకోలేక ప్రతిపక్ష నాయకులు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. ఎవరు తప్పు చేసిన చట్టాలు కోర్టులు ఉన్నాయని, చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని అనవసరంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారన్నారు. నిజా నిజాలు తెలుకొని మాట్లాడాలని లేని పక్షంలో ప్రజలు వారికి తగిన సమయంలో బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల మద్దతు కోల్పోతున్నారని, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నిరంతరం ప్రజలు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ముందుకు సాగుతున్న డైనమిక్ లిడర్ అని అన్నారు. ఇకనైనా ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు మానుకోకపోతే జై భీమ్ సంఘం తీవ్రంగా ప్రతిఘటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ జిల్లా సంఘం అధ్యక్షులు పాతూరి రాజు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ లద్ద నర్సింలు, జిల్లా కార్యదర్శి తుడుం పెంటయ్య, జిల్లా నాయకులు జాన్, వెంకటపురం బాబు, ఎర్ర దుర్గం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### హ్యాండ్వాష్ పోర్ట్ ఫోలియో ప్రారంభం

సూక్ష్మక్రిమిరక్షణలో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బ్రాండ్ ఐటీసి సావ్లాన్. ఐటీసి సావ్లాన్ 90శాతం సహజ మూలం కంటెంట్‌తో కూడి న పోర్ట్‌ఫోలియోతో హ్యాండ్వాష్ యొక్క నెక్స్-జెన్ను సరికొత్తగా విష్కరించింది. అత్యంత శక్తివంతమైన ప్రయోజనాలతో కూడిన ఈ ప్యాక్ సావ్లాన్ హ్యాండ్వాష్ విశ్వసనీయమైన జెర్మ్ ప్రొడెక్షన్తో పాలు మృదువైన తేమతో కూడిన చేతులతో చర్మానికి అనుకూలమైన ప్రయో జనాలను అందిస్తుంది.



వనదుర్గామాతను దర్శించుకుంటున్న మహిళా కమిషన్ చైర్మన్ సునీత లక్ష్మారెడ్డి

## వనదుర్గమ్మను దర్శించుకున్న సునీత లక్ష్మారెడ్డి

**పాపన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాతను శుక్రవారం మహిళా కమీషన్ చైర్మన్, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న లక్ష్మారెడ్డిని ఆలయ కమిటి మర్యాదలతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రాజగోపురంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సునీత లక్ష్మారెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ సిబ్బంది ప్రతాపరెడ్డి చైర్మన్‌ను శాలువాతో కప్పి సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో చండీ హోమం



వనదుర్గా ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** శ్రావణ మాసం శుక్రవారాన్ని పురష్కరించుకుని మండలంలోని ఏడుపాలయ వనదుర్గా భవాని మాత ఆలయ ఆవరణలోని యాగశాలలో మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ దంపతులు చండీ హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు రాజేష్ శర్మ మురళి మోమన చారి, రాజశేఖర్ శర్మలు వేద మంత్రాలు వల్లిస్తుండగా రాగి అశోక్ దంపతులు పూజా కార్యక్రమలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఆలయ ఇఒ శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ధనసిరిలో మట్టిని సేకరించిన బిజెపి



ధనసిరిలో మట్టిని సేకరిస్తున్న బిజెపి నాయకులు

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ నాయకులు మేరీ మాటి... మేరీ దేశ్ కార్యక్రమాన్ని పురష్కరించుకుని గ్రామస్థుల నుంచి మట్టిని సేకరించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలో సేకించిన మట్టిని కుండలో పోసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో, పాఠశాల విద్యార్థులతో నాయకులు ప్రతిష్ణ చేయించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, నాయకులు రామన్న, మల్లికార్జున స్వామి, సిద్దప్ప, బూత్ అధ్యక్షులు సుధాకర్, సంతోష్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్, నగేష్, ధనరాజ్, ఉమేష్, రాజప్ప, ఆదినాథ్, రాజు, మారుతి, శంకర్ పాల్గొన్నారు.

## బీజేపి ఎమ్మెల్యే అభ్యర్ధిత్వానికి దరఖాస్తు




బీజేపి అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకుంటున్న పంజా విజయ్‌కుమార్

**మెదక్ రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** బీజేపీ మెదక్ అసెంబ్లీ నియోజక వర్గానికి తన పేరును ప్రతిపాదించాలని నిజాంపేట జడ్పీటీసీ సభ్యులు పంజా విజయ్ కుమార్ శుక్రవారం పార్టీ అధిష్టానానికి ధరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్‌లో మంచి వేతనం ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదులుకొని తాను పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలనే మంచి ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. విద్యా, వైద్యం పైనే తన ప్రధాన దృష్టి కేంద్రికరించినట్లు ఆయన తెలిపారు. తమ సోంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేక గ్రామంలో మూతబడిన పాఠశాలను తన స్వంత డబ్బులను వెచ్చించి అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. తద్వారా నేడు ఆ ప్రభుత్వ పాఠశాలకు నో ఆడ్మిషన్ బోర్డు పెట్టె పరిస్థితి వచ్చిందన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం పుస్తె మెట్టెల పంపీణి, కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అంద జేసినట్లు తెలిపారు. సేవ చేయాలనే సంకల్పంతో ఉద్యోగం వదిలి స్వగ్రామానికి చేరుకున్నానని, ఆయన పేర్కొన్నారు. తన సేవలను మరింతగా విస్తరించాలంటే తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి మెదక్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌గా నియమితులైన సజ్జారావుపేట తండా సర్పంచ్ పవార్ శంకర్ నాయక్‌ను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సన్మానించి అభినందించారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా డైరెక్టరుగా నియమతులైన శంకర్ నాయక్ ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్, నాయకులు దేవిదాస్, జాదేవ్, జ్ఞానేందర్, సంజు కుమార్, సీతారం, శివరాం, హనము, చందర్, స్వామి, కిరు, విజయకుమార్, రాంసేట్, మధు చౌహాన్, నారాయణ పాల్గొన్నారు.



బిఎస్ఎన్ఎల్ డైరెక్టరును సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు